మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ప్రజా పాలన దినోత్సవ వేడుకలు పక్కాగా నిర్వహించాలి

### -మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** ఈ నెల 17వ తేదీన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా అందుకు ఏర్పాట్లను పక్కాగా నిర్వహిస్తున్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17న జరగబోయే తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలపై ఆయన మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీన మన జిల్లాలో జరిగే తెలంగాణ ప్రజా పలన దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కె. కేశవరావు (అడ్వైజర్ ట గవర్నమెంట్) రానున్నట్లు తెలిపారు. ఆ రోజున అన్ని పాఠశాలల్లో, కార్యాలయాల్లో ఉదయం 9.30 గంటల వరకు జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. అలాగే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం, ముఖ్య అతిథి సందేశం, పోలీసుల గౌరవ వందనం స్వీకరణ, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ప్రదర్శనలు, కార్యక్రమాలు ఉంటాయని, అందుకు గాను మినట్ టూ మినట్ ప్రోగ్రామ్ షెడ్యూల్ తయారు చేసుకొని తగిన ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

## డిసిసి ప్రధాన కార్యదర్శిగా రేణుక నియామకం

**సిద్దిపేటరూరల్, సెప్టెంబర్ 12,ప్రభాతవార్త:** డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తౌడబోయిన రేణుక నియామకమయ్యారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి తౌడబోయిన రేణుకను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు. తనపై నమ్మం ఉంచి పదవి అప్పగించిన పదవి రావడానికి సహకరించిన మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌గౌడ్, దామోదర రాజ నర్సింహ, తూంకుంట నర్సారెడ్డి పూజల హరి కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు), గయాజొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



నియామకం పత్రం అందజేస్తున్న దృశ్యం



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సిపి అనురాధ

## శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించాలి

### సిపి అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని సీపీ డా॥అనురాధ సూచించారు. వినాయక నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ సందర్భంగా పోలీసు అధికారులతో గురువారం సీపీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. నిమజ్జనం సందర్భంగా వివిధశాఖల అధికారుల సమన్వయంతో తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రతి చెరువు,కుంటల వద్ద ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వినాయక నిమజ్జనం శోభాయాత్ర రూట్ మ్యాప్ వెళ్లే రూటను ప్రతి అధికారి సందర్శించాలన్నారు. నిమజ్జనం సందర్భంగా పటిష్టమైన బందబోస్తు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. ఈనెల 28న జాతీయ లోక్ అదాలత్ ఉన్నందన్న ఇప్పటికే గుర్తించిన కేసులలో కక్షిదారులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి ఎక్కువ కేసులు డిస్పోజల్ చేయాలన్నారు. సైబర్ నేరాలలో పెండింగ్ ఉన్న దరఖాస్తులపై వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. సమీక్షలో పోలీసు అధికారులు మల్లారెడ్డి, రామచంద్రరావు, సుభాష్‌చంద్రబోస్, మధు, పురుషోత్తంరెడ్డి, సతీష్, రవీందర్, యాదగిరి, శ్రీనివాస్, కిరణ్, శ్రీధర్‌గౌడ్, రామకృష్ణ, కమలాకర్, సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో అందుబాటులో లేని 108

**సిర్గాపూర్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో 108 అంబులెన్స్ వాహనం అందుబాటులో ఉండేలా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తగు చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అరుణ్‌రాజ్ శేరికార్ వినతి చేశారు. మండల ప్రజలు ఆరోగ్య పరంగా అత్యవసర సమయాల్లో జిల్లా కేంద్రానికి చేరుకునేందుకు అంబులెన్స్ అవసరమని, వాహనం అందుబాటులో లేక ప్రయివేటు వాహనాల్లో ఆసుపత్రులు చేరుకునే స్థోమత లేని ఎందరో పేదలు అవస్థలు, ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. మండల కేంద్రంలో 108 అంబెలెన్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అరుణ్‌రాజ్ శేరికార్ వినతి చేశారు.

## లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలి

### -జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** రాజీ మార్గమే రాజ మార్గం అనే నినాదాన్ని ప్రజల్లో నింపాలని, నేషనల్ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీ శారద అన్నారు. గురువారం మెదక్‌లోని కోర్టు ప్రాంగణంలో ఇన్సూరెన్స్ స్టాండింగ్ కౌన్సిల్స్, బ్యాంకు, చిట్‌ఫండ్స్ కౌన్సిల్స్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అండ్ మెంబర్స్‌తో మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీన నేషనల్ లోక్‌అదాలత్ మెదక్ కోర్టు ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని, ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యే విధంగా న్యాయవాదులు సహకరించాలని అన్నారు. లోక్ అదాలత్ తేదీ 28-09-2024 రోజున జిల్లా కోర్టు ప్రాంగణం మెదక్‌లో, నర్సాపూర్ కోర్టులో నిర్వహించడం జరుగుతుందని, లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులను పరిష్కరించుకునే విధంగా న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ సదావకాశాన్ని ప్రజలు, కక్షిదారులు వినియోగించుకొని ఎక్కువ మొత్తంలో కేసు లను రాజీ కుదుర్చుకోవాలని, ఈ నేషనల్ లోక్ అదాలత్‌ను విజయ వంతం చేయాలని కోరారు. సమావేశంలో సీహెచ్. జితేందర్ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మెదక్, ఇన్సూరెన్స్ స్టాండింగ్ కౌన్సిల్స్, చిట్‌ఫండ్స్ కౌన్సిల్స్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అండ్ మెంబర్స్, ఎల్ఏడీసీఎస్ అడ్వకేట్స్, ప్యానల్ లాయర్స్, రిటైనల్ లాయర్స్, ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

### రాజారాం తండాలో ఘనంగా వినాయక నిమజ్జనం

**కంగ్టి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాజారాం తండాలో వినాయకచవితి పర్వదినాలను పురస్కరించుకుని(శ్రీసేవగణేష్) నిత్య పూజలందుకున్న గణనాథుడిని గురువారం గంగమ్మఒడికి చేర్చారు. లంబోదరుడి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అందంగా అలంకరించిన వాహనాలో ప్రతిష్ఠించుకుని భజనలు చేస్తూ ఊరేగింపుగా చెరువుకు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఇదిలా ఉండగా బొజ్జగణపయ్య చేతిలో నిత్యపూజలందుకున్న లడ్డును వేలం వేశారు. తండాకు చెందిన జావ్‌సురేష్ రూ.25వేల వేలం పాటలో దక్కించుకున్నారు. గురువారం విఘ్నేశ్వరుడి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీసేవ గణేష్ యూత్ బాధ్యులు, తండావాసులు పాల్గొన్నారు.

### చింతల్‌చెరువులో మృతుడి కుటుంబీకుల ఆందోళన

**హత్నూర సెప్టెంబరు 12 ,ప్రభాతవార్త:** హత్నూరమండలం చింతల్ చెరువు గ్రామంలోని ప్రైవేటు క్లినిక్ ఎదుట గురువారం బాధితులు ఆందోళనకు దిగారు. స్థానికులు కథనం ప్రకారం.. ఆర్ఎంపి వైద్యం వికటించడంతోనే యువకుడు మృతి చెందాడని మృతుని కుటుంబీకులు, గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. వడ్డేపల్లి గ్రామానికి చెందిన యువకుడు చికిత్సకు రాగా, ఆర్ఎంపి వైద్యం చేశాడని, అంతలోనే వైద్యం వికటించడంతో, సంగారెడ్డి సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా యువకుడు మృతి చెందాడని, దీంతో మృతుని తరపువారు చింతల్ చెరువులోని ప్రైవేటు ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. ఇరువురు పెద్దల సమక్షంలో చర్చలు జరిపి ఆందోళన విరమింపచేశారని స్థానికులు తెలిపారు. కొన్ని రోజుల క్రితం అనుమతిలేకుండా ఆర్ఎంపి ప్రైవేటు ఆసుపత్రి నిర్వహిస్తున్నాడని సంగారెడ్డి జిల్లా వైద్యాధికారి గాయత్రిదేవి జూలై 18న తనిఖీ నిర్వహించి, ఆసుపత్రిని, మెడికల్‌షాపును సీజ్‌చేశారు. ఈ విషయమై హత్నూర ఎస్ఐ సుభాష్‌ను వివరణ కోరగా, చింతల్ చెరువులో యువకుడు మృతి చెందిన విషయం తన దృష్టికి వచ్చిందని, సిబ్బందిని అక్కడికి పంపించగా ఫిర్యాదు చేయడానికి ఎవరూ ముందుకురాలేదని తెలిపారు.



చింతల్ చెరువు ఆసుపత్రి ఎదుట గుమిగూడిన ప్రజలు

## తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ

**కొండాపూర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ మాధురి ఆకస్మిక తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయం రికార్డులను పరిశీలించి తహసీల్దార్ అనితను వివిధ అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ధరణి ద్వారా జరుగుతున్న రిజిస్ట్రేషన్ల గురించి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే వారికి సరైన వైద్యం అందించాలన్నారు. స్థానిక పాఠశాలకు వెళ్లి అక్కడ ఉన్న విద్యార్థులతో మాట్లాడారు. సరైన భోజనం పెడుతున్నారా, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న బోరు నీటిని వృదాగా కింద పోకుండా చూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయునికి సూచించారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి భోజన వసత ఎలా ఉందని అగన్వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిర్మాపూర్ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో భోజన వసతి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్‌తో పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచేటట్లు చూడాలని ప్రిన్సిపాల్ సూచించారు. అలాగే మెరుగైన విద్యను బోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ అనిత, ఆయా శాఖలకు సంబంధించిన వారు పాల్గొన్నారు.



చిన్నారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మాధురి



బిజెపి సభ్యత్వ నమోదు పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

## రాష్ట్రాలలో ప్రతిపక్ష పార్టీల కాలం చెల్లింది

### బిజెపి జిల్లా సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్ మురళీధర్‌గౌడ్

**నర్సాపూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** బిజెపిని బలోపేతం చేయడానికి కార్యకర్తలు,నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా సభ్యత్వ నమోదు ఇన్‌చార్జీ డాక్టర్ మురళీధర్‌గౌడ్ అన్నారు. గురువారం నర్సాపూర్‌లోని బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే బిజెపి సభ్యత్వ నమోదులో ఇతర పార్టీలకంటే అధికంగా నమోదైందని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. మెదక్ జిల్లాలో లక్షకు పైగా బిజెపి సభ్యతం నమోదు చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. బూత్‌స్థాయిలో, శక్తి కేంద్రాల స్థాయిలో సుమారు 200 సభ్యత్వం నమోదు చేయాలని ప్రణాళికబద్దంగా కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. సభ్యత్వం నమోదు ప్రక్రియ ఆన్‌లైన్‌ద్వారా 8800002024 టోల్ ఫ్రీ నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చిన వెంటనే సభ్యతం నమోదు అవుతుందని తెలిపారు. అనంతరం బిజెపి సభ్యత్వ నమోదు వాల్‌పోస్టర్‌ను విడుదలచేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పాపగారి రమేశ్‌గౌడ్, బుచ్చెష్‌యాదవ్, పెద్ద రమేశ్‌గౌడ్, గోడ రాజేందర్, హన్మంతు రమణారావు, ఎర్రగొల్ల రమేశ్‌యాదవ్, నీలి నాగేశ్, సతీష్‌యాదవ్, దేవేందర్‌యాదవ్, ఎద్దు రమేశ్‌యాదవ్, నీరుడి చంద్రయ్య, బబ్బూరి కృష్ణ, రాములునాయక్, ఆంజనేయులుగౌడ్, సంగసాని సురేశ్, బాలరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జీటీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం

### పిఆర్‌టియు జిల్లా ప్రధానకార్యదర్శి సుంకరి కృష్ణ, మండల ప్రధానకార్యదర్శి సుభాష్‌రెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** ఎస్‌జీటీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని పీఆర్టీయూ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి రెడ్డిగారి సుభాష్‌రెడ్డిలు అన్నారు. గురువారం హవేళిఘనపూర్ మండలంలోని బూర్గుపల్లి, రాజ్‌పేట్, గాజిరెడ్డిపల్లి, సర్ధన, కూచన్‌పల్లి పాఠశాల్లో 2024-26 సంవత్సరాలకు మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి రెడ్డిగారి సుభాష్‌రెడ్డిలు మాట్లాడుతూ ఎస్జీటీ ఉపాధ్యాయుల సమస్యలన్నీ పీఆర్టీయూ సంఘం పరిష్కరిస్తుందని, గతంలో జటిలమైన ఎన్నో సమస్యలను పరిష్కరించిందన్నారు. 11, 12 జీవోలను సవరింపజేసి నూతనంగా 5,600 ప్రాథమిక పాఠశాలలకు ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయించి పీఎస్‌హెచ్‌ఎంలు పదివేలకు పెంచి డీఎడ్, బీఎడ్ అర్హత కలిగిన అందరికీ పదోన్నతులు ఇప్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధోనోపాధ్యాయులు ఉండేటట్లు, ఐదుగురు ఉపాధ్యాయులు ఉండేటట్లు పీఆర్టీయూ సంఘం కృషి చేస్తుందని, పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులు, ఉచిత కరెంట్ కూడా పీఆర్టీయూ ద్వారా సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్. మల్లారెడ్డి, జిల్లా, రాష్ట్ర బాధ్యులు రాజేందర్‌రెడ్డి, నందారం రఘుబాబు, సంగమేశ్వర్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంటల్లో చీడపీడలను ఎప్పడికప్పుడు గమనించాలి

### వ్యవసాయ శాఖ ఏడిఏ సంధ్యారాణి

**నర్సాపూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** ప్రస్తుత సీజన్‌లో రైతులు పంటలపై చీడపీడలు సోకకుండా ఎప్పడికప్పుడు గమనించాలని వ్యవసాయ పరిశోధనా స్థానం నత్నాయపల్లి ప్రధాన శాస్త్రవేత డాక్టర్ శోభ, వ్యవసాయ శాఖ ఏడిఎ సంధ్యారాణి లు రైతులకు సూచించారు. గురువారం నర్సాపూర్ మండలంలోని చిప్పల్‌తుర్తి, ఆద్మాపూర్ గ్రామాల్లోవ్యవసాయ పరిశోధనా స్థానం నత్నాయపల్లి ప్రధాన శాస్త్రవేత డాక్టర్ శోభ, వ్యవసాయ శాఖ ఏడిఎ సంధ్యారాణి,మండల వ్యవసాయాధికారిణి దీపిక,వ్యవసాయ విస్తరణ అధికారిణి తేజస్వినిలు రైతులతో కలిసి వరి ,కంది పంటలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్బంగా వారు పంటలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ వరి పంటల్లోకాండం తొలుచు పురుగు, ఉల్లి కోడు చీడపీడలు ఆశించినట్లు తెలిపారు. ఈ మేరకు కాండం తొలుచు పురుగు నివారణకు టెట్రానిలిప్రోల్ అనే మందును 90 మిల్లి లీటర్లు200 వందల లీటర్ల నీటి లో కలిపి ఎకరానికి అదేవిదంగా ఉల్లికోడు నివారణకు ఫ్రిప్రోనిల్2 మిల్లి లీటర్లు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. అదేవిదంగా కంది పంటలో ఫైటోఫ్తార ఎండు తెగులు ఆశించిందని గుర్తించారు. దీని నివారణకు రిడోమిల్2.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి మొక్క మొదళ్ళు తడిచేలాగాపోసుకోవాలని వారు రైతులకు సూచించారు. కార్యక్రమంలో చిప్పల్‌తుర్తి మాజీ సర్పంచ్ శ్యామల లక్ష్మణ్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ కృష్ణ,రైతులు శ్రీనివాస్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, చాంద్‌పాసా, యాసిన్, సలీం, శేఖర్, బవాని. యాదగిరి రైతులు తదితరులు పాల్గొన్నారు.



తల్లికి తలకొరివి పెట్టిన కూతురు లక్ష్మీ

## తల్లికి తలకొరివి పెట్టిన తనయ

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** తండ్రిని చిన్నప్పుడే కోల్పో యిన చిన్నారి, ఇప్పుడు తల్లి అకాల మరణంతో కొడుకులు లేని లోటును తీరుస్తూ తలకొరివి పెట్టింది. వివరాల్లోకి వెళితే చిన్నశంకరంపేట మండల కేంద్రానికి చెందిన శ్యామలకు కూతురు లక్ష్మీ ఉంది. లక్ష్మీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. కాగా శ్యామల భర్త బాలయ్య కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. గత శుక్రవారం శ్యామల పని నిమిత్తం మెదక్ వెళ్లే క్రమంలో ఓ యువకుడి బైక్ ఎక్కి వెళ్తుండగా మెదక్ మండలం ఖాజిపల్లి శివారులోకి రాగానే వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను కారు బలంగా ఢీకొట్టడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వెంటనే ఆమెను మెదక్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. కుమారుడు లేకపోవడంతో పుట్టెడు దుఖాన్ని మింగుకొని కూతురు లక్ష్మీ కొడుకై తలకొరివి పెట్టింది. చిన్నవయస్సులో తండ్రిని, తల్లిని కోల్పోయిన లక్ష్మీ అనాదగా మిగిలింది.

## నీట మునిగి యువకుడి మృతి

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** చేపల వేటకు వెళ్లిన వ్యక్తి నీట మునిగి చనిపోయిన సంఘటన మండల పరిధి శాలిపేటలో గురువారం చోటు చేసుకుంది. చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ కథనం ప్రకారం.. ఖాజాపూర్ గ్రామానికి చెందిన వెంకట్(37) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వెంకట్ గత సోమవారం చేపల వేటకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. చీకటి పడినా ఇంటికి రాకపోవడంతో పరిసర ప్రాంతాలలో, చెరువులు,కుంటల వద్ద గాలించినా అతడి ఆచూకీ లభించలేదు. దీంతో మంగళవారం కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. గురువారం ఉదయం శాలిపేటలోని నల్ల చెరువులో వెంకట్ మృతదేహం నీటిపై తేలడాన్ని రైతులు గమనించారు. గ్రామస్తులు తెప్ప సహాయంతో వెంకట్ మృతదేహాన్ని బయటకు తీశారు. చేపల కోసం ఏర్పాటు చేసిన వలలో చిక్కుకొని వెంకట్ మృతి చెందాడు. మృతుడికి భార్య రేఖ, కూతురు దీక్షితలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు.

### బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొని యువకుడి మృతి

**శివ్వంపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** బైక్ అదుపుతప్పి చెట్టుకు ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ మహిపాల్‌రెడ్డి కథనం ప్రకారం సికింద్లాపూర్‌లోని పిట్లలవాడకు చెందిన పిట్లల అజయ్(30) కూలి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 11న సాయంత్రం 6 గంటలకు సికింద్లాపూర్ నుండి నర్సాపూర్‌కు వెళ్తుండగా మార్గమధ్యలో పెద్దగొట్టి ముక్కుల గ్రామ శివారులో బ్రిడ్జివద్ద వేగంగా వెళ్తుండగా బైక్ అదుపుతప్పి చెట్టుకు ఢీకొని పక్కనే ఉన్న పొలంలో పడి చనిపోయాడు. ఈ విషయంపై మృతుని భార్య పిట్లల శ్యామల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తెలిపారు.

### మృతదేహానికి రీ పోస్టుమార్టం నిర్వహించిన పోలీసులు

**కొల్చారం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గత ఆగస్టు 26న అనారోగ్యంతో సుభాష్ అనే ప్రభుత్వ ఉద్యోగి మృతి చెందాడు. అంత్యక్రియలను కుటుంబ సభ్యులు నిర్వహించారు. భర్త మృతిపై అనుమానాలు ఉన్నాయని రీపోస్టుమార్టం నిర్వహించాలని కొల్చారం పోలీస్ స్టేషన్‌లో మృతుని భార్య శోభన ఫిర్యాదు చేశారు. శోభన ఫిర్యాదు మేరకు మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, స్థానిక ఎస్ఐ, కేసు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ మహమ్మద్ గౌస్, తహశీల్దార్ గఫార్ మియాలు గురువారం ఘటన స్థలానికి చేరుకొని తహశీల్దార్ గాఫర్ మియా పంచనామా నిర్వహించగా ఫారెన్సిక్ వైద్యబృందం రీ పోస్టుమార్టం నిర్వహించినట్లు స్థానిక ఎస్ఐ, ఇన్వెస్టిగేషన్ అధికారి మహమ్మద్‌గౌస్ తెలిపారు.

### ఇంట్లో నుంచి వెళ్లిపోయిన శ్రీకాంత్

**రామచంద్రాపురం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఎర్రగడ్డలోని ఆసుపత్రిలో చికిత్స అందుకున్న బండ్లగూడ నేతాజి నగర్‌కు చెందిన మున్నూర్ శ్రీకాంత్ (25) ఇంట్లో ఎవరికి చెప్పాపెట్టకుండా ఈ నెల 7న వెళ్లిపోయాడు. మానసిక రుగ్మతతో అవస్థలు పడుతున్న శ్రీకాంత్ ఎర్రగడ్డ ఆసుపత్రిలో చికిత్స అందుకుని ఇంట్లో మందు గోళీలు వినియోగిస్తూ ఉన్నాడని శ్రీకాంత్ తల్లి చంద్రకళ తెలిపారు. ఈ నెల 7న రాత్రికి భోజనం చేసి అందరం నిద్రకు ఉపక్రమించామని రాత్రికి శ్రీకాంత్ ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయాడన్నారు. బంధువుల, స్నేహితుల వద్ద శ్రీకాంత్ ఆచూకి కోసం వేతికినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఈ నెల10న శ్రీకాంత్ తనకు ఫోన్ చేసి తిరుపతికి వెళ్లానని వెంకన్నను దర్శించుకుని ఇంటికి వస్తానని ఫోన్ చేశాడన్నారు. శ్రీకాంత్‌కు పలు మార్లు ఫోన్ చేస్తున్నా స్విచ్ ఆఫ్ వస్తోందని భయాందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గిరిజన మహిళ అదృశ్యం

**నర్సాపూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** నర్సాపూర్ వచ్చి ఒక గిరిజన మహిళా అదృశ్యమైన సంఘటన నర్సాపూర్ మండలం ఎల్లారెడ్డి గూడా తండాలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ లింగం కథనం ప్రకారం... ఎల్లారెడ్డిగూడా తండాకు చెందిన అంగోత్ శాంతి(45) నర్సాపూర్‌లో కూరగాయాలు అమ్ముకొని జీవనం సాగించేదని తెలిపారు. ఈ క్రమంలో ఎప్పటిలాగానే బుధవారం కూరగాయలు అమ్మడానికి వెళుతున్నానని ఇంటినుండి ఉదయం 9 గంటలకు బయిలుదేరి నర్సాపూర్‌కు వచ్చిందని తెలిపారు. ఈమేరకు నర్సాపూర్ మార్కెట్‌లో కూరగాయలు అమ్ముకొని రాత్రి ఇంటికి తిరిగి రాలేదన్నారు. భర్త అమ్రు ఇంటి సభ్యులు ఆమెకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వస్తుందన్నారు. దీంతో ఆమె ఆచూకి కోసం చుట్టుపక్కలకు తెలిసిన ప్రదేశాల్లో ఎంత వెదికిన ఆచూకి దొరకలేదని తెలిపారు. దీంతో భర్త అమ్రు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లింగం తెలిపారు.

## వైద్యుల నిర్లక్ష్యంవల్ల యువకుడి మృతి

### ఆసుపత్రి ఎదుట మృతుడి కుటంబీకులు, బంధువుల ఆందోళన

### సంగారెడ్డిలో స్వల్ప ఉద్రిక్తత

**సంగారెడ్డి మున్సిపాలిటి సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** వైద్యుల నిర్లక్ష్యంతో వ్యక్తి మృతి చెందాడని సంగారెడ్డిలోని పద్మావతి న్యూరో మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి ఎదుట మృతుడి బంధువులు అందోళన చేశారు. మృతుడి బుంధువుల రోదనలు, ఆందోళనలతో కొద్దిసేపు ఉద్రిక్తత వాతవరణం నెలకొంది. మృతుడి కుటుంబీకులు, బంధువులు, మిత్రులు, గ్రామస్థులు ఆందోళన చేయడంతో అసుపత్రి ముందుగల ప్రధాన రహదారిపై రాకపోకలు కొద్దిసేపు స్తంభించాయి. పరిస్థితిని అదుపుచేయడానికి సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్యగౌడ్, ఇద్దరు సిఐలు, ఎస్ఐలతో పాటు పోలీసు ఆదనపు బలగాలను రప్పించారు. మృతుని కుటుంబ సభ్యులు, ఆసుపత్రి యాజమాన్యం మధ్య చర్చల అనంతరం ఆందోళన విరమించారు. సంగారెడ్డి పట్టణ సిఐ భాస్కర్ కథనం ప్రకారం ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన బోల్లారం రమేష్(30) చికిత్స నిమిత్తం ఈ నెల 8న సంగారెడ్డిలోని పద్మావతి న్యూరో మల్టీస్పెషాలిటి ఆసుపత్రిలో చేరాడని, చికిత్స పొందుతూ గురువారం పన్నెండున్నర గంటల సమయంలో మృతి చెందాడని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యంవల్లే రమేష్ మృతి చెందాడని, అతని కుటుంబీకులు, బంధువులు అందోళనకు దిగారని అన్నారు. రమేష్ ఆసుపత్రిలో చేరినప్పటి నుండి సిసి పుటేజీలను, కుటుంబ సభ్యులకు చూపించడం జరిగిందని, దీంతో వారు ఆందోళన విరమించారని సిఐ భాస్కర్ తెలిపారు.



ఆందోళన చేస్తున్న వారికి నచ్చచెబుతున్న పోలీసులు

## పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి పవన్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా తీవ్రమైన వరదలు రావడంతో పంటలకు నష్ట జరిగిందని.. పంటలను పరిశీలించి రైతులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ ప్రభుత్వాలను డిమాండ్‌చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలను కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలన్నారు. జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు చెరువులు,కుంటలు నిండి కొన్ని చెరువు, కుంటలకు గండ్లు పడ్డాయన్నారు. తారు, మట్టి రోడ్లు పూర్తిగా దెబ్బతినంతో ప్రయాణీకులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టణాల్లో, గ్రామాల్లో ఇండ్లలోకి వరద నీరు చేరి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. భారీ వర్షాల మూలంగా వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటలకు నష్టం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించి రాష్ట్రానికి రూ. 10వేల కోట్ల సహాయం అందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. దళితబంధు పథకం అమలు చేయాలన్నారు. వరదల్లో నష్ట పోయిన రైతులను ప్రజలను అదుకోవడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన ఆందోళనలు చేస్తామన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నర్శీనివాస్‌రెడ్డికి అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్యనారాయణ, దయానందరెడ్డి, వనేష్, అశోక్, లక్ష్మణ్, బన్సీలాల్, భాస్కర్, శివలింగు, కృష్ణ, భూమయ్య, మల్లేశం,జనార్ధన్, మధు, నరేష్, సుధాకర్, పద్మ, రజిని, విజయ, శ్రీధర్, ప్రసన్నకుమార్, మధు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న సిపిఐ నాయకులు

## రాహుల్‌గాంధీ హిందూ వ్యతిరేకి : బిజెపి



రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బీజేపీ నేతలు

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** కాంగ్రెస్ నేత, ఎంపీ రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను సీతాఫల్ మండి చౌరస్తా వద్ద బీజేపీ నేతలు దగ్ధం చేశారు. హిందూ దేవాతలపై, హిందూత్వంపై అవమానకర, అవహేలన చేసి అసభ్యకరంగా మాట్లాడారని ఆరోపిస్తూ ఆయన దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి ఆకారం రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యాక్రమం జరిగింది. సికింద్రాబాద్ నియోజ కవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, వెంకటేష్‌గౌడ్, పోచయ్యయాదవ్, ప్రభుగుప్త, రాజేశ్వర్, హనుమంతు ముది రాజ్, రాజేశ్వరీ ఇతర నేతలు పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు
### -తలసాని శ్రీనివాస్ యాదవ్



నల్లా కనెక్షన్ కోసం తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బోయిగూడ ప్రజలు

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అవసరమైన సౌక ర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బన్సీలాల్‌పేట డివిజన్‌లోని న్యూబోయిగూడలో గల శ్రీరేణుక ఎల్లమ్మ దేవాల యానికి వచ్చే భక్తులు నీటికోసం ఇబ్బందులు పడుతున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి విన్నవించారు. తక్షణమే నల్లా కనెక్షన్‌కు అవసరమైన ఏర్పాట్లు జరుపుతానని వారికి తల సాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు.

## అన్నదానం నిర్వహించిన తొలుపునూరి కృష్ణగౌడ్



అంబర్‌పేటలో యంగ్‌స్టార్ అసోసియేషన్ వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేత తొలుపునూరి కృష్ణగౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త** అంబర్‌పేట నియోజకవర్గంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. వీధి వీధుల్లో గణపతి బప్ప మోరియా అంటూ నినాదాలు మారుమోగుతున్నాయి. ఖైరతా బాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్ గురువారం పలు వినాయక మండపాలను సందర్శిం చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యంగ్ స్టార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన పాల్గొని వినా యకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వా హకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.

### అడ్డగుట్ట డివిజన్ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి : మోహన్



డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డికి వినవతిపత్రం అందజేస్తున్న ఓబిసి కాంగ్రెస్ నేత

**అడ్డగుట్ట, సెప్టెంబర్12 ప్రభాతవార్త:** అడ్డగుట్ట డివిజన్‌లోని నార్త్‌లాలాగూడ రైల్వే క్వార్టర్స్ ప్రాంతాల్లో రోడ్లు, వీధి దీపాలు, నాలా, డ్రైనేజీలు అస్తవ్యస్థంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఎం.మోహన్,గ్రేటర్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభ న్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ నాయకులు వెంకటేశ్ యాదవ్, శశి, రాహుల్ పాల్గొన్నారు.

## శంభునాథ్ తుండియాకు ఘన స్వాగతం



శంభునాథ్ తుండియాను శాలువాతో సత్కరించిన బిజెపి శ్రేణులు

**నిజాంపేట్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి శంభునాథ్ తుండియా తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా గురువారం తెలంగాణకు వచ్చిన సందర్భంగా శంషా బాద్ ఎయిర్‌పోర్ట్‌లో వారికి బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికా ర ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్య వర్గ సభ్యులు సంతోష్ కుమార్, ఎస్సీ మోర్చా సీనియర్ నాయ కులు కొంకి రాము, జిల్లా బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## అశ్రిత హోం బాలికలకు దుస్తులు పంపిణీ



బాలికలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**చార్మినార్,సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** పాతబస్తీ దూద్‌బౌలి అశ్రిత్ హోంకు చెందిన బాలికలకు తెలం గాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్ ఆధ్వర్యంలో వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా సందర్భంగా బాలికలకు వస్త్రాలు పంపిణీ చేశామని తెలి పారు. సమితి ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని ఆమన తెలియజేశారు. పలు వురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ ఉత్సవాలు



సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు



బోయిన్‌పల్లిలో రాణా ప్రతాప్ యువసేన గణేష్ మండపంలోపూజలు చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, జంపనప్రతాప్ తదితరులు



లక్ష్మీ గణపతి హోమంలో పాల్గొన్న భక్తులు.



బోయిన్‌పల్లి చౌరస్తాలో రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణేష్ మండపంలో పూజలు చేస్తున్న డిసిపి రష్మి పెరుమాల్, సిఐ లక్ష్మి నారాయణ రెడ్డి, జంపనప్రతాప్, నిర్వాహకులు రాము, టింకూ గౌడ్, జంపన రవి తదితరులు



ఈస్ట్ మారేడ్‌పల్లిలో ప్రతిష్ఠించిన గణేష్ మండపంలో పూజలు చేస్తున్న మొండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు



మహా ఘననాధునికి పూజలు నిర్వహిస్తున్న ఆస్కాని మారుతి సాగర్ కుటుంబ సభ్యులు



గణపతి పూజల్లో పాల్గొన్న డాక్టర్ మల్లారెడ్డి



పూజల్లో పాల్గొన్న శేషుకుమారి



రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్‌తో అసోసియేషన్ సభ్యులు



చందానగర్‌లో వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న జగదీశ్వర్‌గౌడ్



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పవన్‌కుమార్ గౌడ్ తదితరులు



ఘాన్సీ బజార్ నవయువక్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాధుడు



పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ పి.మమతసంతోష్‌గుప్త



దుర్గా అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



పూజలు నిర్వహిస్తున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



యువజనకాంగ్రెస్ నేత అరవిందకుమార్ యాదవ్‌ను సత్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు జగదీశ్ బాబు

నగరంలోని పలు నియోజకవర్గ లో, డివిజన్, మున్సిపల్‌లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల దగ్గర ఎమ్మెల్యే లు, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అసోసియేషన్ సభ్యులు గణేశుడికి ఘనంగా పూజలు నిర్వహించారు.

## పేదలకు వరం సిఎం సహాయ నిధి : ప్రకాశ్‌గౌడ్



కిస్మత్‌పూర్‌కు చెందిన మల్లేష్‌కు రూ.40.వేల సిఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

**నార్సింగి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** నిరుపేదలు కార్పోరేట్ వైద్యం పొందేందుకు సిఎం సహాయ నిధి వరంగా మారిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని కిస్మత్‌పూర్‌కు చెందిన ఎంకిర్యాల మల్లేష్‌కు రూ.40.వేల సీఎం సహాయ నిధి చెక్కును ప్రకాశ్‌గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గతంలో పెద్ద రోగాలు వస్తే నిరుపేదలు ప్రాణాలపై ఆశలు వదిలేసుకునే వారని, ఇప్పుడు సీఎం సహాయ నిధి కారణం గా పెద్ద జబ్బులను పెద్ద ఆసు పత్రులకు వెళ్లి నయం చేసుకుంటున్నారని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యంను అందిం చేందుకు తెలంగాణ సర్కారు సీఎం సహాయ నిధిని మరింత పెంచడం శుభపరిణామ మన్నారు. పేదల పక్షపాతి అయిన సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం నిరుపేదల కష్టాలు దూరం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. కార్మిక, కర్షక, పేద, బడుగు, బల హీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పతకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గోకరి సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ధాత్రి కాలనీ, ఇందిరమ్మ కాలనీ, శ్రీనివాస ఎన్‌క్లేవ్ కాలనీల్లో వరానసల కారణంగా దెబ్బతిన్న రోడ్లకు తాత్కాలిక మరమ్మత్తులను తన సొంత నిధులు వెచ్చిం చి కార్పోరేటర్ శ్రీలతగౌడ్ చేయించారు.

## పిసిసి అధ్యక్షుడికి శుభాకాంక్షల వెల్లువ



తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్‌గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన గండిపేట మండల కాంగ్రెస్ నాయకులు.

**నార్సింగి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** తెలంగాణ పిసిసి నూతన అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు గురువారం గండిపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని, అజేయ శక్తిగా ఎదుగుతుందని ముదిరాజ్ కో ఆపరేటివ్ కార్పోరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, టిపిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశించే ప్రతీ కార్య క్రమాన్ని విజయవంతం చేసేందుకు మావంతు శక్తించన లేకుండా పని చేస్తామన్నారు. ఆది నుంచి అణగారిన వర్గాలకు అండగా ఉండడం, అభివృద్ధి చేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. గత పదేళ్ల తెలంగాణలో పేద ప్రజలు సంక్షేమ ఫలాలకు దూరమయ్యా రని, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి మళ్లీ సంక్షేమ పాలనను తీసుకు వస్తున్నారన్నారు. కార్మి కులు, కర్షకులు, యువకులు, మహిళలు ఇలా అన్ని రంగాల ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ సర్కారు పని చేస్తుందని వివరించారు. పీసీసీ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నేతలు క్యాతం అశోక్ యాదవ్, వేణుగౌడ్, కిరణ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఇరాక్ నుంచి ఇండియాకు తమ వారిని రప్పించాలి



ప్రజావాణిలో అధికారికి వినతి పత్రాన్ని అందిస్తున్న బాధితుల బంధువులు

**సైఫాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** ఇరాక్ దేశంలోని బస్రాలో గత నెలలుగా వేతనా లు చెల్లించకుండా కంపెనీ యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తున్నదని ముగ్గురు బాధి తుల పక్షాన వారి కుటుంబ సభ్యులు ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. వారితోపాటు టి-పిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ యూకే ఉపాధ్యక్షుడు రంగుల సుధాకర్‌గౌడ్, ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం ప్రతినిధి మహ్మద్ బసీర్ పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం కొరండ్లపల్లికి చెందిన బట్టు హరీష్, నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం తల్వేదకు చెందిన ఒరికె నడిపి రాజన్న గత రెండేళ్లుగా ఇరాక్‌లోని బస్రా పట్టణంలో ఒక నిర్మాణ కంపెనీలో కూలీలుగా పనిచేస్తున్నారు. బాధితులు పంగ సత్తయ్య భార్య రమ, రాజన్న భార్య గంగలత, హరీష్ తల్లి సుగణ తదితరులు ప్రజావాణిలో ప్రత్యేక అధికారి దివ్యా దేవరాజన్‌ను కలిసి తమ గోడునున వెళ్లబోసుకున్నారు. నాలుగు నెలలుగా రావాల్సిన వేతనం బకాయిలు, ఇతర బెనిఫిట్స్ ఇప్పించి, ఆ ముగ్గురిని ఇరాక్ నుంచి ఇండియాకు తెప్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన దివ్యా దేవరాజన్ వెంటనే ఇరాక్‌లోని ఇండియన్ ఎంబా సి దృష్టికి తీసుకువెళ్లారు.

## మహేష్‌కుమార్‌గౌడ్ ప్రమాణస్వీకారానికి గౌడ్‌లంతా తరలిరావాలి

### -తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్ పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్‌గౌడ్, వెంకటనారాయణగౌడ్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 12,ప్రభాతవార్త:** గౌడసామాజిక వర్గానికి చెందిన మహేష్‌కుమార్‌గౌడ్‌కు టిపిసిసి ప్రెసిడెంట్‌గా బాధ్యతలను అప్పగించడం అభినందనీయమని తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్ అన్నారు. ఈమేరకు గురువారం నెక్లెస్‌రోడ్ లోని నీరాకేఫ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఈనెల 15న టిపిసిసి ప్రెసిడెంట్‌గా మహేష్‌కు మార్‌గౌడ్ ప్రమాణస్వీకారోత్సవానికి రాష్ట్రంలోని అన్నిజిల్లా, మండల కేంద్రాల నుంచి బిసి,గౌడ సంఘాల ప్రతినిధులు పెద్దఎత్తున హాజరుకావా లని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కులగణనతోపాటు బిసి రిజర్వేషన్ల పెంపుకు సానుకూలంగా ఉందన్నారు. అలాగే ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 150 సేస్టీ మోకులను అందించడాన్ని స్వాగతిస్తున్నామని కానీ వాటి సంఖ్యను మరింత పెంచాలన్నారు. ప్రస్తుతం వైన్‌షాప్‌లలో వాటా 15శాతం ఉండగా, కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 25శాతం వాటా కల్పిం చాలన్నారు. గతబిఆర్ఎస్ ప్రభుత్వ హయాంతో గౌడ్‌ల ఆత్మగౌరవ బవనం కోసం ఐదెకరాలు, ఐదుకోట్లు కేటాయించిందని ,అది పూర్తయ్యేందుకు ప్రభు త్వం తన వంతు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గోపగోని వెంకటనారాయణగౌడ్, ప్రధాన కార్యదర్శి గుండ్ల ప్రశాంత్‌గౌడ్, ఉపాధ్యక్షులు ధనుంజయ్‌గౌడ్, గట్టు రమేష్‌గౌడ్, గ్రేటర్ అధ్యక్షులు దేవేందర్ గౌడ్, రంగారెడ్డి అధ్యక్షులు రవీందర్‌గౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏచూరి మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటు
### టీఎస్‌యూటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంగయ్య, చావ రవి



సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నేతలు

**ముషీరాబాద్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** సీతారాం ఏచూరి మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని టీఎస్ యూటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే.జంగయ్య, చావ రవి అన్నారు. గురువారం దోమలగూడ లోని యూటీఎఫ్ కార్యాలయంలో సీతారం ఏచూరి చిత్రపటానికి పూల మాల వేసి నివార్పించారు. ఈ సందర్భంగా వారు ఏచూరి మరణం పట్ల వారు తీవ్ర సంతాపం తెలియచేశారు. ఏచూరి సీతారాంతో విద్యా రంగానికి, ఉపాధ్యాయ ఉద్యమానికి విడదీయలేని అనుబంధం ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని యూటీఎఫ్, జాతీయ స్థాయిలో ఎస్టీఎఫ్ఐ నిర్వ హించిన విద్యా సదస్సులు, మహాసభల్లో ఎస్ఎఫ్ఐ అధ్యక్షునిగా, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యునిగా పాల్గొని, స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసాలతో ఉపాధ్యాయులను ఉత్తేజపరిచేవారని గుర్తు చేసుకున్నారు. సీతారాం మరణం పట్ల యూటిఎఫ్ రాష్ట్ర కమిటీ పక్షాన ఘనంగా నివాళులర్పిస్తూ వారి కుటుం బానికి, సీపీఎం పార్టీకి సానుభూతి తెలియచేస్తున్నామన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజ్ కుత్బుల్లాపూర్‌లోనే నిర్వహించాలి

**కొంపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త** సీపీఐ చేసిన అనేక పోరాటల వల్ల మెడికల్ కాలేజ్‌ను కుత్బుల్లాపూర్‌లో ఏర్పాటు చేస్తున్నా మని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. కానీ ఇక్క డ మెడికల్ కాలేజ్ నిర్వహణ కోసం భవనం లేదని నేడు ఇతర ప్రాంతంలో మన పేరుతో నిర్వహించడం దురదృష్టకరమని, వెంటనే స్థానిక ఎమ్మెల్యే మెడికల్ కాలేజ్‌ని మన ప్రాంతంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్‌లోనే మెడికల్ కాలేజ్ సాధన కొరకు అన్ని రాజకీయ పక్షాలతో సమావేశం నిర్వహించి పోరాటం కొనసాగిస్తామని అన్నారు. అధికారంలో ఉన్న నాయకులకు దూరదృష్టి లేకపోవడం వల్ల గతంలో జగద్గిరిగుట్టకు మంజూరు అయిన ఎస్సీ, ఎస్టీ గురుకుల విద్యాలయం తరలిపోవడం, మళ్ళీ ఇప్పుడు మెడికల్ కాలేజ్ పోవ డం జరిగిందని, ఇప్పటికైనా అధికారంలో ఉన్న పార్టీల నాయకులు ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యుడు హరనాథ్, ప్రజానాట్య మండలి జిల్లా, మండల అధ్యక్షుడు ప్రవీణ్, బాబు, కార్యదర్శి భాస్కర్, మండల కోశాధికారి సదానంద్, కార్యదర్శి సహదేవరెడ్డి, సీపీఐ నాయకులు డప్పు రామస్వామి, సామెల్, ఇమామ్, ప్రభాకర్, నర్సయ్యలు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నేతలు



**అత్తాపూర్ సెప్టెంబర్12,ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహా రెడ్డి అధ్యక్షతన శంషాబాద్ మండలంలో జరిగిన సభ్యత కార్యక్ర మానికి అతిథిగా కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ,ఎన్.రామచంద్ర రావులు సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్,అంజన్ కుమార్,తోకల శ్రీనివాస్ రెడ్డి, బొక్క బాల్ రెడ్డి,రాజగోపాల్ గౌడ్,వేణుగోపాల్, కొమురయ్య,మదన్ మోహ న్ గుప్తా,మహేందర్,యువమోర్చా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, లక్ష్మీనారా యణ,భిక్షపతి యాదవ్,నాగేష్ విజయ్,ఎస్ మల్లారెడ్డి,చిటికెల వెంకటయ్య, జైపాల్ రెడ్డి,శివరాజ్,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నీచ రాజకీయాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**అత్తాపూర్ సెప్టెంబర్12,ప్రభాతవార్త :** ప్రజలంతా కాంగ్రెస్ నీచ రాజకీయా లు పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర బిజెపి నాయకుడు బొక్క బాల్ రెడ్డి పేర్కొన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు బాబు రావుతో కలిసి ఉప్పర్‌పల్లి బిజెపి ఆఫీస్‌లో విలేకరుల సమావేశంలో బాల్ రెడ్డి మా ట్లాడారు....ప్రజల మధ్య విద్వేషాలు పెంచేలా ప్రవరిస్తూ కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలు చేస్తోందని తెలంగాణ బిజెపి నాయకుడు బొక్క బాల్ రెడ్డి ధ్వజమెత్తారు. వ్యక్తిగత సందర్శన పేరు చెప్పి అమెరికా వెళ్లిన రాహుల్ గాంధీ అక్కడ ఇంటర్వ్యూలు ఇస్తూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని అన్నా రు. ఈదేశంలో రాజకీయాలు చేస్తూ,దేశ ప్రజలని అవమానించడం రాహుల్ గాంధీ అపరిపక్వతకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రజల తీర్పు గౌరవం లేకుండా దేశ ప్రజలని అమెరికాలో అవమానించారని అన్నారు. దేశంలో ఎప్పుడు లేనంతగా రైలు ప్రమాదాలకి అసాంఘిక శక్తులు కుట్రలు చేస్తున్నాయని దీని పట్ల ప్రజలంతా ఐకమత్యంగా ఉండి దేశాన్ని కాపాడుకోవాలని కోరారు.

# వేద పాఠశాలలో క్రీడా పోటీలు ప్రారంభం

**కొండపాక, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

విద్యార్థులు తమ దైనందిన జీవితంలో క్రీడలను ఒక భాగం చేసుకోవాలని తహసీల్దార్ దిలీప్‌నాయక్ అన్నారు. గురువారం వేద పాఠశాలలో స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, అండర్ 17 క్రీడ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వివిధ ఆటల పోటీల్లో పాల్గొనడం మంచిదన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందుతుందన్నారు. చదువుతోపాటు వివిధ రకాల క్రీడల్లో నైపుణ్యం కలిగి ఉండాలని వారు విద్యార్థులకు సూచించారు. క్రీడల్లో పాల్గొనడంవల్ల జీవితంలో జరిగే ఒడుదొడుకులను చాలా ఇజీగా ధైర్యంగా ఎదుర్కొంటారన్నారు. ఎలాంటి ఒత్తిడులనైనా, క్లిష్టపరిస్థితులనైనా ఎదుర్కొనే మానసిక శక్తి కలిగి ఉం టారని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనేలా ఉపాధ్యాయులు చర్యలుతీసుకోవాలని సూచించారు. విద్యార్థులు సెల్‌పోన్లు వాడకుండా ఉపాధ్యాయులు,


కొండపాక వేద పాఠశాలలో ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మండలస్థాయి నుండి జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగాలని వారు అకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు సముద్రాల శ్రీనివాస్, రామచంద్రం, ఎస్‌బిఎఫ్ సెక్రెటరీ బాస్కర్‌రెడ్డి, పిడి, పిఈటిలు ఉప్పలయ్య, సుధాకర్‌రెడ్డి, బాబు, రాధిక, సుజాత, పద్మ, సురేందర్, బాల కిషన్, ప్రభుత్వ, ప్రైవెట్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


హ్యాండ్‌బాల్ క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్న దృశ్యం

## అండర్ 15 హ్యాండ్‌బాల్ క్రీడాకారుల ఎంపిక

**కొండపాక, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అదేశాల మేరకు గురువారం కుకునూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 15 బాలుర క్రీడకారుల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల నుండి దాదాపు 160 మంది క్రీడకారులు పాల్గొన్నారు. ఇక్కడ ఎంపికైన క్రీడకారులు ఈ నెల 14, 15 తేదిలల్లో మన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ సబ్ జూనియర్ పోటీలలో పాల్గొంటారని సిద్దిపేట జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి దామెర మల్లేశం, కుకునూరుపల్లి పాఠశాల పిజికల్ డైరెక్టర్ క్యాతం రాజ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సత్తయ్య, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తుమ్మల కనకయ్య, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివ కుమార్, కోశాధికారి కుంట సత్యం, రాంమోహన్‌రెడ్డి, చింతకాయల స్వామి, ప్రేమ్‌కుమార్, కోచ్ శేఖర్, కన్వీనర్ విశాల, హరీష్, శేఖర్, చేతన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ, హుస్నాబాద్ మండలాలను కరీంనగర్ జిల్లాలో కలపాలి


ఆందోళన చేస్తున్న అఖిల పక్షం నాయకులు

**కోహెడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఇచ్చిన మాటకు కట్టుబడి కోహెడ, హుస్నాబాద్ మండలాలను తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్షం నాయకులు గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆందోళన చేపట్టారు. కోహెడ, హుస్నాబాద్ మండలాలను సిద్దిపేట జిల్లాలో కలపడం మూలంగా పలు పనుల కోసం ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కుల గణనలోపు స్థానిక సంస్థాల ఎన్నికల షెడ్యూల్ రాకముందే కోహెడ, హుస్నాబాద్ మండలాలను కరీంనగర్ జిల్లాలో కలుపాలన్నారు. గతంలో రెండు మండలాలను తిరిగి కరీంనగర్‌లో కలుపాలని ఆందోళనలు సైతం చేశామని గుర్తు చేశారు. కార్యక్రమంలో అఖిల పక్షం నాయకులు ఖమ్మం వెంకటేశం, గవ్వ వంశీధర్ రెడ్డి, ముంజ గోపి, పిడిశెట్టి రాజు, మంద మల్లేశం, సురేష్, సతీష్, ముంజ శ్రీనివాస్‌గౌడ్, మల్లేశం, సంపత్, షేక్ అలియాన్, సయ్యద్ గోరిమియ్య, శాంతికుమార్, శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కుకునూరుపల్లిలో ఆర్టీసీ కార్గో సేవలు


ఆర్టీసీ కార్గో సేవ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిపిపి డిపో మేనేజర్ పవన్

**కొండపాక, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** అర్టీసీ కార్గో సేవలను కుకునూరుపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్సు డిపో మేనేజర్ జివిఎన్‌ఎస్ పవన్ కోరారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో గురువారం తెలంగాణ అర్టీసి కార్గో సేవలను బస్‌స్టాండ్ ఎదురుగా కార్గో కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థ ఆర్టీసీ ద్వారా వేగంగా, తక్కువ ధరలకు కార్గో సేవలను అందిస్తుందన్నారు. కుకునూరుపల్లి ప్రాంత ప్రజలు ఇప్పటి వరకు ఇక్కడ కార్గో సేవలు లేకపోవడంతో ఇటు గజ్వేల్ లేదా అటు సిద్దిపేటకు వెళ్లడంతో సమయంతోపాటు డబ్బులు కొంత వృదా ఖర్చు అయ్యేదన్నారు. ఈ రోజు నుండి కార్గో సేవలను ప్రజలు అంతి సులభంగా తక్కువ ఖర్చుతో కార్గో సేవలను కుకునూరుపల్లిలోనే ఇకనుండి పొంద వచ్చునని తెలిపారు. ఇతర ప్రాంతాల నుండి ఎవైన వస్తువులనుగాని, లెటర్లనుగాని ఇక్కడి నుండి పంపడంగాని, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన పార్సిల్స్ తీసుకొవచ్చునని తెలిపారు. కార్గో సేవలను ప్రజలందరు తక్కువ ధరలకే పొందే అవకాశం అర్టీసీ కలి ఒపచిందన్నారు. ఈ సేవలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వైభవంగా మూల నక్షత్ర విశేష పూజలు


ఆలయంలో లక్ష పుష్పార్చన చేస్తున్న దృశ్యం

**వర్గల్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):** వర్గల్ శ్రీవిద్యాధరి క్షేత్రంలో గురువారం మూల నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా తెల్లవారుజామున ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి మూల మహోత్సవానికి వేదపండితుల మంత్రోశ్చరణల మధ్య అంకురార్పణ చేశారు. అనంతరం అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, చండీ హోమం, లక్ష పుష్పార్చన, ప్రత్యేక పూజలు తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహ ప్రసాదం అందజేశారు.

## భక్తులకు ఉపదేశం ఇచ్చిన మాధవానంద సరస్వతి స్వామి

**కొల్చారం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** కొల్చారం మండల పరిధిలోని రంగంపేట శివారులోని మాదనానందస్వామి ఆశ్రమంలో గురువారం శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు శ్రీమాన్ భాగవతం పుట్టిన రోజు పురస్కరించుకొని భక్తులకు ఉపదేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీమాన్ భాగవతం ఉపదేశాన్ని స్వామి వారు ఇచ్చారు.



## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడులు చేయించడం సరికాదు

### మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** గడిచిన 9 యేండ్లలో మాజీ సిఎం కెసిఆర్ హయాంలో ఏ ఒక్క మత ఘర్షణ, ఎలాంటి గొడవలు, గుండాయిజం, హత్యా రాజకీయాలు లేకుండా సురక్షితమైన రాష్ట్రంగా రూపాంతరం చెందేలా బిఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేసిందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో శాంతిభద్రతలు ఉన్నట్టా..లేనాట్టా.. అనే సందేహం ప్రజల్లో నెలకొందన్నారు. దీనికి సిఎం రేవంత్‌రెడ్డియే బాధ్యత వహించాలన్నారు. రాజధాని నగరం నడిబొడ్డున బిఆర్‌ఎస్ పార్టీ భవన్‌పై దాడి చేయడాన్ని విపక్ష ఎమ్మెల్యేపై దాడి చేయడాన్ని విపక్ష ఎమ్మెల్యే నివాసంపై రాళ్లతో, కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దాడుల సంస్కృతిని సరికాదని మాజీ సిఎం కెసిఆర్ ప్రభుత్వంలో సుఖశాంతులతో వికసించిన తెలంగాణ రాష్ట్రం నేడు హత్యలు, దాడుల పరంపరతో కకవికాలంగా మారడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యమైనా ఆరోపించారు. బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని ఇంట్లో నుంచి బయటకు రాకుండా ఇంట్లో నిర్బంధించి అరికెపూడి గాంధీకి రక్షణ కల్పించడం ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అనర్హతపై పోరాడుతున్న కౌశిక్‌రెడ్డిపై దాడులు చేయించడం సరికాదన్నారు. ప్రభుత్వం దాడుల సంస్కృతి రూపుమాపాలని లేకుంటే ప్రజలు తగిణ గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## ప్రధాన సమస్యలపై ప్రస్తావించిన 'యూత్ పార్లమెంట్'


మాట్లాడుతున్న ఎంపి రఘునందన్‌రావు

**వర్గల్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):** వర్గల్ నవోదయ విద్యాలయలో గురువారం జరిగిన యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో ప్రస్తుతం దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక ప్రధాన సమస్యలపై ప్రస్తావించడంతో పాటు వాటి పరిష్కారాలు సముచితంగా చూపబడ్డాయని మెదక్ ఎంపి రఘునందన్‌రావు పేర్కొన్నారు. నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ దాసి రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి ఎంపి రఘునందన్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేడుకల్లో ముందుగా విద్యార్థులు వివిధ కళాకృతులు ప్రదర్శించి అలరింపజేశారు. డప్పు వాయిద్యాలు, కోలాటలు, బతుకమ్మ, బోనాలు, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా సాగాయి. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ యువ పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నోత్తరాలు సభ నిర్వహించిన తీరు, సభలో ప్రస్తావించబడిన బిల్లుల వివరాలు చర్చ కార్యక్రమాలు మొదలైన విభిన్న అంశాలు ఇదే విధంగా నిజమైన పార్లమెంట్‌లో కూడా జరిగితే దేశాభివృద్ధి ఎంతో దూరంలో ఉండదని అన్నారు. యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన కుమారి వైష్ణవిని, స్క్రిప్ట్ తయారుచేసిన జిఎస్‌ఆర్ భాస్కర్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు సిఎంవి.శేషు, ప్రయోక్తలుగా ఆంగ్ల ఉపాధ్యాయులు, సిసిఏ కమిటీ సభ్యులు, ఉప ప్రధానాచార్యులు అంచూరి రమేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డప్పుకళాకారులకు డప్పులు అందజేత

**నర్సాపూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** రెడ్డిపల్లి మాజీ ఉప సర్పంచ్, మాజీ మండల ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అశోక్‌గౌడ్ సొంత ఖర్చులతో గ్రామంలోని డప్పుకళాకాలకు 40 డప్పులను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, దాత మాజీ ఉప సర్పంచ్ అశోక్‌గౌడ్ అందజేశారు. అంతేగాక వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ సామాజిక సేవలో తనవంతు సహాయాన్ని పేదలకు అందించాలన్న తపనతో ఈ సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నాయకులు సురేశ్‌నాయక్, రిజ్వాన్, గంగాధర్, మణిదీఫ్, ఉదయ్, అజ్మత్, మాణిక్యం, అశోక్, పాషా, లక్ష్మణ్‌నాయక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుడికి ఎల్ఓసి అందజేత

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామానికి చెందినార్ భగవాన్ అనే వ్యక్తి కిడ్నీ సమస్యతో బాధపడుతుండడంతో వైద్యానికి ఖర్చు నిమిత్తం ప్రభుత్వం నుంచి రూ. 2 లక్షల ఎల్ఎసిని గురువారం సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ బాధితునికి అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మీ, మంద పాండు, శ్రీనివాస్, శేఖర్, వనజ,సంతోషి, శారద,కవిత పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో పిల్లల్లో ఆరోగ్యం

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రంలో ఉండే పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని ఇవ్వడంతో ఆరోగ్యవంతంగా పిల్లలను తీర్చిదిద్దవచ్చని ఎసిడిపిఓ ఛాయదేవి అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల మదిర గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు పోషణపై అవగాహన కల్పించారు. పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో సూపర్ వసంత, డాక్టర్ సునంద, శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మీ, ఆయా శ్రావణి, ఆశా వర్కర్ సంతోష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

**గజ్వేల్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయకున్ని ప్రతిష్టించి గత ఆరు రోజులుగా భక్తిశ్రద్దలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు పూజలు నిర్వహించారు. గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిణా పవన్ ఆధ్వర్యంలో వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతి కోసం ఉద్యమం చేయక తప్పదు

**కొల్చారం, సెప్టెంబర్12 ప్రభాతవార్త:** నిరుద్యోగ భృతి కోసం ప్రభుత్వంపై ఉద్యమం చేయక తప్పదని మాజీ జెడ్పీటీసీ, యెనగండ్ల మాజీ సర్పంచి కొర బోయిన మొగులయ్య ముదిరాజ్ అన్నారు. గురువారం యెనగండ్ల గ్రామంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమాలు, పోరాటాలు చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సాగునీరు, త్రాగునీరుతో పాటు వివిధ రకాల పెన్షన్లను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించాలని అన్నారు. రాష్ట్రంలో, దేశంలో అనేక రకాల వనరులు ఉన్నాయని, వాటికి దేశం అభివృద్ధికి వాడుకోవాలని అన్నారు. నేటి యువత ఉద్యోగాల కోసం ఉద్యమం చేయక తప్పదని అన్నారు. తాను ప్రజా సేవ చేయడానికి ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి నిస్వార్థంగా పనిచేశానని అన్నారు. జెడ్పీటీసీగా, సర్పంచిగా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేశానని అన్నారు.


శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## ప్రతి విద్యార్థి దృఢ సంకల్పం కలిగి ఉండాలి

**సిద్దిపేట టౌన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** విద్యార్థులు మనోధైర్యాన్ని పెంపొందించుకోవాలని..దీంతో ఎదురయ్యే సమస్యను సులభంగా ఎదుర్కొగలమని ప్రముఖ సైకాలజిస్ట్, డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మామిడాల శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఇంటర్మీడియట్ బోర్డు నిర్వహించేటువంటి టెలి మానస్ ప్రోగ్రాంలో భాగంగా స్టూడెంట్ కౌన్సిలర్ కనకచంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగతంగా మనో ధైర్యంగా ఉండాలని ఎదైనా సమస్య వస్తే ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. సమాజంలో ఒంటరిగా గడుపుతున్న వారిని పలకరించి అండగా నిలువాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక ధృఢ సంకల్పం ఉండాలని దీని కోసం రోజు ప్రయత్నం చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి, ఆధ్యాపకులు సుధాకర్‌రెడ్డి, దేవయ్య, అశోక్, గంగాధర్, ప్రసాద్, చక్రవర్తి, వెంకటరమణ, ఫాతిమా, విజయ భాస్కర్, కౌసర్, రఘురాజు, సత్యనారాయణ, నవనిత. ఖుర్షిదా. దాసు పాల్గొన్నారు.అనంతరం మామిడాల శ్రీనివాస్‌న ఘనంగా సత్కరించారు.

## శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించుకోవాలి

### -మున్సిపల్ చైర్మన్ రాజమౌళి


పాండవుల చెరువును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):** శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం జరుపుకోవాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్‌లోని పాండవుల చెరువు, ప్రజ్ఞాపూర్ ఊర చెరువుల వద్ద గణేష్ నిమజ్జనం కోసం ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, గజ్వేల్ సిఐ సైదాలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథులను మండపాల నుండి సాయంత్రం త్వరగా శోభాయాత్ర ప్రారంభించాలని, డిజె బాక్సులు పెట్టకుండా భక్తి భజనలతో శోభాయాత్రను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నర్సయ్య, వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు వంటేరు గోపాల్‌రెడ్డి, గంగిశెట్టి చందన రవీందర్, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఏఈ శ్రీధర్‌రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ మారుతి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్ తదితరులు ఉన్నారు.

## గణపతికి పూజలు నిర్వహించిన కౌన్సిలర్

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో గణపతికి స్థానిక కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ దంపతులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు నిరంజన్‌శర్మ, ఆకుల చందు, ఏడెల్లి స్వామి, బిక్షపతి, నాగరాజు, బండి ప్రేమ్‌కుమార్, బండి స్వామి, విజయ్, సంతోష్, మల్లేశం, లక్ష్మయ్య, సాయితేజ, వినయ్‌కుమార్, సందీప్, శ్రీకాంత్, భాను, వినీత్, పవన్, తిరుపతి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తీసుకోవాలి

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** గర్భిణీలు, బాలింతలు పిల్లల ఎదుగుదల కోసం ప్రభుత్వం కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ అంజమ్మ అన్నారు. గురువారం నాడు చిన్నశంకరంపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవ కార్యక్రమంలో పాల్గొని బాలింతలకు గర్భిణీలకు పోషక ఆహర పదార్థాలపై అవగాహన కల్పించారు. మాంసకృతులతో పాటు, ఆకుకూరలను తినాలని సూచించారు. అనంతరం పౌష్టికాహారంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, నాగమణీ పాల్గొన్నారు.

## పండ్ల తోటలను సాగు చేయాలి : ఎంపిడివో

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 12,ప్రభాతవార్త:** పండ్ల తోటల సాగుకు రైతులు ముందుకు రావాలని ఎంపీడీవో దామోదర్ తెలిపారు. గురువారం మండల పరిధి అంబాజీపేటలోని పండ్ల తోటలను ఆయన పరిశీలించారు. పండ్ల తోటలను ఏర్పాటు చేసుకుంటే రైతులు లాభాలను ఆర్జించవచ్చని, అధిగ దిగుబడి కూడ ఎక్కువగా వస్తుందన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్,ఫీల్డ్ అసిస్టెంట్ ద్యాప ప్రసాద్‌లు ఉన్నారు.

## గణనాథుడిని నిమజ్జనం చేసిన సజ్జనార్ కుటుంబ సభ్యులు

**అమీన్‌పూర్, సెప్టెంబర్12 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో పూజలు అందుకున్న గణేశున్ని సంగారెడ్డి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆలయ ఆవరణలోని బావిలో తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ నిమర్జనం చేశారు. తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ రంగారెడ్డి జిల్లా నల్లగండ్లలోని తన స్వగృహంలో నెలకొల్పిన చిట్టి గణేశనికి ఐదు రోజుల పాటు కుటుంబ సమేతంగా పూజలు చేశారు. ఐదో రోజున సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం బీరంగూడలోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలోని పురాతన బావిలో నిమర్జనం చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి తన వాహనంలో వచ్చిన సజ్జనార్ పండితులతో ప్రత్యేక పూజలు చేయించి సంప్రదాయబద్ధంగా వినాయక విగ్రహాన్ని నిమర్జనం చేశారు.

## రోడ్డు ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన

### -ఎస్ఐ మహిపాల్‌రెడ్డి

**శివ్వంపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్క డ్రైవర్ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం శివ్వంపేట మండలంలోని ప్రతి ఒక్క ఆటోకు సీరియల్ నెంబర్ రాయించి ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రతి ఒక్క ఆటోకు ఇన్సూరెన్స్ ఉండాలని, డ్రైవర్‌కు లైసెన్స్ ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్ల, ఆటోల వివరాలు పోలీస్ స్టేషన్‌లో నమోదు చేశారు.


ఎంపి రఘునందన్ రావుకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

## సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**వర్గల్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజులలోపు సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, బేసిక్ పే(మినిమం టైం స్కేల్) అమలు చేస్తామని హామీఇచ్చి అమలు చేయలేదని ఎస్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు దుండిగల్ యాదగిరి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్‌లు పేర్కొన్నారు. గురువారం ఉమ్మడి మెదక్ జిల్లా ఎంపి రఘునందన్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ 13న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. తమ సమస్యను పరిష్కరించాలని ఎంపిని కలిసినట్లు తెలిపారు.దీనిపై ఎంపి రఘునందన్ రావు స్పందిస్తూ కేంద్రమంత్రికి, ముఖ్యమంత్రికి లేఖను రాసి పంపిస్తానని, అలాగే కేంద్ర మంత్రితో మాట్లాడుతానని తెలిపినట్లు వారు పేర్కొన్నారు.

## పోషకాహారంతోనే మంచి ఆరోగ్యం


పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):** పోషకాహారంతోనే మంచి ఆరోగ్యం లభిస్తుందని హెల్త్ సూపర్వైజర్ తారా, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అముతులు తెలిపారు. గురువారం తొగుట మండలం బండారుపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషక వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలింతలు, గర్భవతులు బలమైన ఆహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా జన్మిస్తారని, పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కె.రాణమ్మ, ఈ.రేణుక, డి.మరియారాణి, ఏఎన్ఎం కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, ఆశ కార్యకర్త కవిత, ఆయాలు వజ్రవ్వ, విజయ, రజియా పాల్గొన్నారు.

## గణపతి అనుగ్రహం అందరిపై ఉండాలి : ఎమ్మెల్సీ


ఎమ్మెల్సీ యాదవరెడ్డిని సన్మానిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):** గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపంలో గణనాథున్ని దర్శించుకొని పూజలు చేయగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారాం శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ పద్మశాలి సంఘం ఏర్పాటుచేసిన గణపతి మండపం అద్భుతంగా ఉందని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, తలకొక్కుల ప్రేమ్‌కుమార్, హనుమాండ్ల నాగరాజు, గాడిపల్లి బలరాం, నర్సింలు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తాం : ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

**శివ్వంపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** ఆర్ఆర్ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తామని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం శివ్వంపేట మండలంలోని పోతుల బోగుడ, పాంబండ గ్రామాల్లో ఆర్ఆర్ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులతో తహశీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మా భూముల రికార్డు సక్రమంగా లేక అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని, తాతల తండ్రుల నఉండి భూమి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, కబ్జాలో ఉన్న రైతులకు బదులుగా రికార్డులో మరొకరు ఉన్నారని, రెవెన్యూ అధికారులు చేసిన తప్పుల వల్ల కబ్జాలో ఒకరు, రికార్డులో మరొకరుగా మారాయని అన్నారు. రికార్డులు సరిచేసిన తరువాతే ఆర్ఆర్ఆర్ సర్వే నిర్వహించాలని రైతులు కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ భూములు జాయింట్ సర్వే చేసి రికార్డులు సరిచేసి ఆర్ఆర్ఆర్‌లలో భూములు కోల్పోతున్న రైతులందరికీ న్యాయం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కమలాద్రి, ఆర్ఐలు కిషన్, సునీల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అన్నదానం

**రామాయంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మల్కాజ్‌గిరిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గురువారం పర్యటించారు. స్థానిక ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని వినాయకుడుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచందర్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు చౌదరి సుప్రభాతరావు, రమేష్‌రెడ్డి, నాయకులు ఎనిశెట్టి అశోక్, ఎనిశెట్టి సంతోష్, తోట కిరణ్, సుంకోజు దామోదర్, చింతల స్వామి, ఆర్యవైశ్య సంఘం నాయకులు పల్లెర్ల రమేష్, పబ్బ సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్, గౌరిశెట్టి చంద్రశేఖర్, కాముని శంకరయ్య, ఏలూరి రవీంద్రనాథ్, కందుకూరి శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, కొత్త నరసింహులు, చొల్లేటి సంతోష్, పల్లెర్ల అశోక్, కందుకూరి నరసింహం, తోట గగన్, భగవద్గీత సంఘం నాయకులు కూర అంజయ్య, తొడుపునూరి చంద్రమౌళి, పల్లెర్ల రామలింగం, గుండు సత్యనారాయణ, మహిళా సంఘం అధ్యక్షురాలు ఎనిశెట్టి శ్రావణి, కార్యదర్శి గుండు శ్యామల తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో స్థానిక వైశ్య సంఘం ఆధ్వర్యంలో 2024 వరకు 74 సంవత్సరాలు పూర్తవుతున్నదని, వచ్చే సంవత్సరం 75లో అడుగుపెడుతున్న సందర్భంగా అంగరంగ వైభవంగా రాబోయే నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుదామని ఆర్యవైశ్య సంఘం సభ్యులు నిర్ణయించినట్లు ఎనిశెట్టి అశోక్ తెలిపారు.



ఉపాధ్యాయులకు సభ్యత్వాలు అందచేస్తున్న తపస్ జిల్లా కార్యదర్శి

## మండలంలో తపస్య సభ్యత్వ నమోదు

**న్యాల్‌కల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) గురువారం సభ్యత్వాలు అందచేసింది. కార్యక్రమంలో తపస్ జిల్లా కార్యదర్శి తుకారాం, మండల అధ్యక్షులు శేఖర్, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, కోశాధికారి సంజీవ్, కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, రాజునాయక్, కృష్ణ, బాలకృష్ణ, సోమశేఖర్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కట్టకు మరమ్మతులు చేపట్టాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

**పుల్కల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముది మాణిక్యం గ్రామ శివారులోని నాగుల చెరువు కట్ట తెగి నాలుగు రోజులైనా సంబంధిత అధికారులు పూడ్చకపోవడం విడ్డూరంగా ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నర్సింలు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందచేసిన సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ 4 రోజుల క్రితం చెరువు కట్ట తెగిపోయి పొలాల్లోకి నీరుచేరి పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. అధికారుల నిర్లక్ష్యంవల్లే 10 ఎకరాల్లో పంటలు నష్టపోయాయని, బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. చెరువు కట్టకు వెంటనే మరమ్మత్తులు చేయకపోతే చెరువు కింద ఉన్న 200 వందల ఎకరాల్లోని పంటలు నీటి పాలుకాకతప్పదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబందిత అధికారులు వెంటనే స్పందించి చెరువు కట్టకు మరమ్మత్తులు చేయాలని, లేకుంటే ఆందోళనకు పూనుకోవాల్సి ఉంటుందని నర్సింలు హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టీపి శోభ, మండల నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్‌యార్డును పరిశీలించిన డిపిఓ



కందిలో డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న డిపిఓ సాయిబాబా

**కంది, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని డంపింగ్ యార్డును జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా గురువారం పరిశీలించారు. డంప్ యార్డులోని చెత్తతో సెగ్రిగేషన్ చేసి పంచాయితీ ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని పంచాయితీ బాధ్యులకు డిపిఓ సూచించారు. గ్రామంలోని అన్ని వాడలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిఓ మహేందర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి విద్యాధర్, బిల్ కలెక్టర్ మల్లేశం పాల్గొన్నారు.

## రాయిపల్లిలో కొనసాగుతున్న ఉర్సు ఉత్సవాలు



రాయిపల్లి ఉత్స ఉత్సవాల్లో పాల్గొన్న మతపెద్దలు

**మనూర్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాయిపల్లిలో కొనసాగుతున్న ఉర్సు ఉత్సవాల్లో ఆయా ప్రాంతాలకు చెందిన పీఠాధిపతులు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. 39వ ఉర్సు షరీఫ్ హజ్రత్ షా మొహమ్మద్ రోషన్ అలీ 25వ హజ్రత్ సుఫి షా మహమ్మద్ హాషామ్ అలీ దర్గా ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం గంధాల ఊరేగింపు, కవాలి నిర్వహించారు. దర్గాలో కొనసాగుతున్న ఉర్సు ఉత్సవాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల తో పాటు కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని దర్గాను దర్శించుకుని ప్రార్థనలు చేశారు. దర్గాకు చేరుకున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కార్యకర్తకు మాజీ ఎమ్మెల్యే ఆత్మీయ పలకరింపు

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తిరిగి నారాయణఖేడ్‌కు కారులో వెళుతున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి గురువారం రోడ్డుపై తనను కలిసేందుకు వస్తున్న (వికలాంగ బిఆర్ఎస్ కార్యకర్త)ను ఆత్మీయంగా పలుకరించారు. రోడ్డుగుండా మాజీ ఎమ్మెల్యే కారులో వెళుతున్నట్లు గమనించిన మండల పరిధిలోని దామరగిద్ద గ్రామానికి చెందిన వికలాంగుడు మాజీ ఎమ్మెల్యేను పలుకరించేందుకు వస్తున్నట్లు గమనించిన మాజీ ఎమ్మెల్యే కారును ఆపి రోడ్డుపై నడుచుకుంటూ కార్యకర్త వద్దకు చేరుకుని కుశల ప్రశ్నలు వేశారు. ఆరోగ్యం ఎలా ఉందని వికలాండుగిని మాజీ ఎమ్మెల్యే అడిగితెలుసుకుని మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్‌లో చికిత్స అందేలా చేస్తానని మాజీ ఎమ్మెల్యే వికలాంగుడికి భరోసా ఇచ్చారు. తమ కుటుంబానికి తరతరాలుగా సేవలు చేస్తూ వచ్చారని, నీకు సేవ చేస్తే భాగ్యం తనకు దక్కడం పట్ల మాజీ ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మేత్రి పండరి, నాయకులు లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.



రోడ్డుపై కార్యకర్తను పలుకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

# సంగారెడ్డిలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత, ఎంపి రాహుల్ గాంధీ విదేశాల్లో భారతదేశం ప్రతిష్ఠ దిగజారే విధంగా ఆర్థిక వ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తూ మాట్లాడటం శోచనీయమని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలుకూరి రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పోచారం రాములు ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సూచనల మేరకు సంగారెడ్డి పట్టణంలో గురువారం బిజెపి ఆందోళన కార్యక్రమం నిర్వహించి. రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను నాయకులు, కార్యకర్తలతో కలిసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి, రాములు మాట్లాడుతూ 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో భారతదేశాన్ని సర్వనాశనం చేసిందని ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోది నేతృత్వంలో ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతోందని గుర్తు చేశారు. విదేశాలకు వెళ్లి భారతదేశంపై అనుచిత వాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, శివంగుల నాగరాజ్, శ్రీనివాస్, అనిత, గోవిందబాబా, చారి సదానంద చారి, శ్రీపతిరావు, మీనాగౌడ్, తేజస్విని, లక్ష్మీరాజు, సాయిరెడ్డి, ప్రభాస్, గాజుల అనిల్, అజయ్, రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డిలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు

## నేటి ఓటమి రేపటి విజయానికి నాంది

### -మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

**పాపన్నపేట, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** నేటి ఓటమి రేపటి విజయానికి నాంది అని మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. పాపన్నపేటలో గురువారం నిర్వహించిన ఎస్‌ఎఫ్ క్రీడల ముగింపు కార్యక్రమానికి హన్మంతరావు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ క్రీడల్లో ఒకరు ఓడిపోవడం సహజమని, ఓడిన క్రీడాకారుడు పట్టువదలకుండా గెలుపుకోసం కృషి చేయాలన్నారు. తమ లక్ష్యాన్ని మధ్యలో ఆపొద్దని సూచించారు.

**అర్కెల గ్రామంలో వినాయకుడికి పూజలు...**

మండల పరిధిలోని అర్కెల గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కొలువుదీరిన వినాయకుడిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణేషుడి మండపానికి చేరుకున్న భక్తులకు మాజీ ఎమ్మెల్యే అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనార్ధన్‌రెడ్డి, విక్కి వినోద, ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, శ్రీకాంతప్ప, ఆకుల శ్రీను, ఆవుల గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గౌస్, డీలర్ శ్రీను, నరేందర్‌గౌడ్, నిరలక్ష్మప్ప, రాంరెడ్డి, హెచ్‌ఎం మహేశ్వర్ ఉపాధ్యాయులు అంజాగౌడ్, వీఏటిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం : ఎమ్మెల్యే



క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

**శివ్వంపేట, సెప్టెంబర్12 ప్రభాతవార్త:** విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలతో ఎంతో మానసిక ఉల్లాసం లభిస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గోమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీతారెడ్డి హాజరై పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడలలో నైపుణ్యం ఉన్నవారికి ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ సర్పంచి లావణ్య మాధవరెడ్డి, ఎంఈవో బుచ్చానాయక్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్, ప్రధానోపాధ్యాయురాలు విజయ లక్ష్మి, నాయకులు యాదాగౌడ్, బేగరి నర్సయ్య, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

### మృతిచెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**శివ్వంపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొంతాన్‌పల్లి గ్రామానికి చెందిన చాకలి బాలేష్ భార్య రేణుక కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. విషయం తెలుసుకున్న పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి బాధిత కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల నరేష్, రవీందర్‌రెడ్డి, చాకలి శ్రీనివాస్, ఉప్పరి వెంకటేష్, భిక్షపతి, గొల్ల యాదగిరి, చాకలి రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో చదువుకోవాలి : ఎమ్మెల్యే

**నాగల్‌గిద, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యంతో చదువుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు. నాగల్‌గిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సైతం రాణించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకర్ హిరమన్ రవీందర్‌రావు, ప్రిన్సిపాల్ రమేష్, కాంగ్రెస్ నాయకులు వినోద్ పాటిల్, నారాయణ జాదవ్, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



కబాడి ఆడుతున్న విద్యార్థులు

## ముగిసిన క్రీడా పోటీలు

**కొల్చారం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజుల నుండి మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించినట్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్‌సింగ్, శ్రీధర్‌రెడ్డి, లక్ష్మణ్, కాజా పాషాలు తెలిపారు. 11, 12వ తేదీల్లో రెండు రోజులపాటు పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మండలస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్చారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్‌సింగ్, శ్రీధర్‌రెడ్డి, లక్ష్మణ్, కాజా పాషా, నవీన్, రుక్మిష్, స్వప్న, చందన, మండల వనరుల సిబ్బంది చౌరిగారి సాయికుమార్, సంపత్, రాజు పాల్గొన్నారు.

## తపస్ మండల కమిటీ ఎన్నిక

**కొల్చారం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) కొల్చారం మండల శాఖ అధ్యక్షులుగా జాల సిద్ధిరాములు (కొంగోడ్ ప్రాథమిక పాఠశాల), ప్రధాన కార్యదర్శిగా డి.శ్రీనివాస్ (జెడ్పీహెచ్ఎస్ రంగంపేట), కోశాధికారిగా పి.సతీష్, మండలఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, కిషన్, శోభారాణి, కార్యదర్శులుగా రాజు, వి. భవాని, సరితలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్‌లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిద్ధిరాములు, డి. శ్రీనివాస్‌లు మాట్లాడుతూ తమను ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మెదక్ మండలంలో తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, సంఘం రాష్ట్ర, జిల్లా శాఖ ఆదేశాలను పాటిస్తూ ఉపాధ్యాయులకు, విద్యారంగానికి సేవలు అందిస్తామని తెలిపారు.

## గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### -మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన వివిధ కాలనీల గణనాథులను మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్ గురువారం దర్శించుకున్నారు. అదేవిధంగా పటేల్ గూడ వివిధ గణనాథులను దర్శించుకొని నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ మండపాలకు చెందిన గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నరసింహాగౌడ్ మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని కోరుకున్నానని తెలిపారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరసింహాగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బ్రిడ్జి రైలింగ్‌పైకి దూసుకెళ్లిన పిరమల్ బస్సు

**జహీరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**

పట్టణ సమీపంలోకి తాండూర్‌కు వెళ్లే ఫ్లైఓవర్ వంతెన రైలింగ్‌పైకి కోహీర్ మండలంలోని దిగ్వాల్‌లోని పిరమడ్ కంపెనీ బస్సు దూసుకుపోయింది. కంపెనీ బస్సులో రెండవ షిఫ్టులో పని చేసే కార్మికులు విధులకు వెళుతున్న క్రమంలో బ్రిడ్జిపై ఎదురుగా సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తోలుతూ వస్తున్న వాహనాన్ని తప్పించబోయి వంతెన రైలింగ్‌పైకి దూసుకుపోయి వంతెనపై నుంచి కింద పడిపోకుండా ఆగిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.



ఫ్లైఓవర్ బ్రిడ్జి రైలింగ్‌పైకి దూసుకువచ్చిన పిరమల్ కంపెని బస్సు

# పరామర్శకు వచ్చి రాజకీయాలు మాట్లాడటం తగదు

### టిపిసిసి సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి

**గుమ్మడిదల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో జరిగిన ఘటనలో గాయపడిన అనుచరుడిని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు గుమ్మడిల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిని పరామర్శించడానికి వచ్చిన విషయాన్ని మరిచి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గూండాలు అన్న మాటలను ఉపసంహరించుకోవాలని, దమ్ముంటే ఖమ్మం జిల్లాకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ గూండాలంటూ సంబోధిస్తే తగిన గుణపాఠం చెప్తారని టీపీసీసీ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి వచ్చి రాజకీయాలు మాట్లాడకుండా తమ అనుచరుడిని పరామర్శించి ఆ కుటుంబానికి ధైర్యాన్ని చెప్పుకుంటే బాగుండేదని హితువు పలికారు. మండలంలో మేమంతా సామరస్య వాతావరణంలో రాజకీయాలకు అతీతంగా కలిసిమెలిసి ఉంటామని, మీరు వచ్చి కాంగ్రెస్ పార్టీపై బురద జల్లితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ గుండాలు అన్న మాటలను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో తమకి సమయం వచ్చినప్పుడు తగిన గుణపాఠం చెప్తామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల పట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్‌రెడ్డి స్పందిస్తూ మహిళలంటే చిన్నచూపు చూసే నాయకులు వారి మాతృమూర్తులు మహిళలే అని గమనించి మాట్లాడాలని, చీరే గాజులు చూపించి దిడజారుడు రాజకీయాలు మానుకోకపోతే వారి నియోజకవర్గ మహిళలే ఆది శక్తులపై సమయం వచ్చినప్పుడు తగిన గుణపఠం చెప్తారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ డి. రవీందర్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు, వడ్డె కృష్ణ, మాజీ మండల అధ్యక్షులు మద్ది వీరారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణగౌడ్, నాయకులు మద్ది ప్రతాప్ రెడ్డి, గోవర్ధన్‌గౌడ్. ఎం. నరేందర్‌రెడ్డి, విజయ్ కుమార్, కృష్ణాగౌడ్, లింగయ్యగారి నరేందర్‌రెడ్డి, ఇప్పరాంరెడ్డి, అంజద్‌ఖాన్, ఇప్ప నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి



అభివృద్ధి పనులపై సమీక్షిస్తున్న ఎంపిడిఓ కవ్‌లాస్ రాజశేఖర్

## అభివృద్ధి పనులపై సమీక్షించిన ఎంపిడిఓ

**న్యాల్‌కల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మండలంలోని ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శులకు ఎంపిడిఓ కవ్‌లాస్ రాజశేఖర్ సూచించారు. గురువారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామి టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాజశేఖర్ కవ్‌లాస్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలు పరిశుభ్రంగా ఉండేల చూసుకోవాలని, తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజా పాలన, ఓటర్ లిస్టు, శానిటేషన్ అంశాలపై ఎంపిడిఓ అధికారులతో సదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమంలో ఉపాధి హామి ఏపిఓ పి రంగారావు, ఎంపిఓ బి సురేశ్, ఉపాధి హామి టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**చౌటకూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొమ్మారెడ్డిగూడెం తండా, శివంపేట గ్రామాల్లో గురువారం సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ బాధితులకు అందచేశారు. ఈ సందర్భంగా నత్తి దశరథ్ మాట్లాడుతూ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటోందన్నారు. రైతులకు ఏకకాలంలో పంట రుణాలను మాఫీ చేసిన ఘనత నాడు నేడు కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని గుర్తు చేశారు. ఆయా కార్యక్రమాల్లో మండల నాయకులు రాఘునాయక్, ఈశ్వర్‌గౌడ్, మల్లారెడ్డి, హరిసింగ్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు గణపతి నాయక్, శివంపేట మాజీ ఎంపిటిసి సభ్యులు కిరణ్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్, వార్డు మాజీ సభ్యులు డబ్బి మల్లేశం, నాయకులు నంగు భారత్, కుమ్మరి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## యువజనం సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**చౌటకూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మండలకేంద్రంలో గురువారం నవచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులను పురస్కరించుకుని ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మండపం వద్దకు చేరుకున్న భక్తులకు అన్నదానం చేశారు. కాగా ఎస్ఐ పాటిల్ క్రాంతి కుమార్ పూజలు నిర్వహించారు. వక్రతుండుడి మండప నిర్వాహకులు ఎస్ఐ పాటిల్ క్రాంతి కుమార్‌కు శాలువాతో సత్కరించి ప్రసాదం అందచేశారు.

## వినాయకుడిలు పూజలు చేసిన ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** వినాయక నవరాత్రి ఉత్సవాలను కొలువుదీరిన వినాయకుడిని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి గురువారం పూజలు నిర్వహించారు. భారతీనగర్, రామచంద్రాపురం డివిజన్‌ల పరిధిలోని రామచంద్రాపురం వర్తక సంఘం, బొంబాయి కాలనీ, ఫెన్సింగ్ ఏరియా, ఎల్ఐజి కాలనీ పార్కులలో కొలువుదీరిన లంబోదరుడి మండపాలను ఆదర్శ్‌రెడ్డి దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఏకదంతుడి మండపానికి చేరుకున్న ఆదర్శ్‌రెడ్డిని గజాననుడి మండపాల నిర్వాహకులు శాలువాలతో సత్కరించి ప్రసాదాన్ని అందచేశారు.

## కేతకిని దర్శించుకున్న ఉజ్వల్‌రెడ్డి

**ఝరాసంగం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీకేతకి సంగమేశ్వరుడి ఆలయాన్ని కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలోని అమృతగుండంలో పాదప్రక్షాళన చేసుకుని అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఉజ్వల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఉజ్వల్‌రెడ్డికి ఆశీర్వచనాలు చేసి తీర్ధ ప్రసాదాలు అందచేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్‌లు రంగా అరుణ్ కుమార్, శేఖర్, కాంగ్రెస్ యువ నాయకులు పట్లోళ్ల అశ్విన్ పాటిల్, శ్రీకాంత్‌రెడ్డి, నరసింహ యాదవ్, ఆలయ రికార్డు అసిస్టెంటు రమేష్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తకు మాజీ ఎమ్మెల్యే నివాళి

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పిర్యనాయక్ తండాకు చెందిన బిఆర్ఎస్ నాయకులు రావణ్‌కు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి నివాళులర్పించారు. ఇటీవల రావన్ కుమారుడు ప్రేమ్‌సింగ్ మృతి చెందినట్లు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తండాకు చేరుకుని ప్రేమ్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పండరి, నాయకులు లక్ష్మారెడ్డి, పార్యనాయక్, రాందాస్, శేషరం, గణపతి, రామచందర్, లక్ష్మణ్, మారుతి, విజయ్ ఉన్నారు.

## పత్తి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**పుల్కల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దారెడ్డిపేటలో పత్తి పంటలను ఏరువాక కేంద్రం సంగేపేట్ శాస్త్రవేత్తలు కె.రాహుల్ విశ్వకర్మ, సరిత, మండల వ్యవసాయాధికారి చైతన్య, ఏఈఓ భాగేష్ పరిశీలించారు. పత్తి పంటకు పారావిల్ట్ సోకినట్లు గుర్తించామని శాస్త్రవేత్తలు, ఏఓలు పేర్కొన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆకు, పూత, గూడ రాలిపోయి వేరు వ్యవస్థ బలహీనంగా ఉండటంతో పోషకాలు గ్రహించలేక పత్తి మొక్కలు బలహీనపడ్డాయన్నారు. పంటకు సోకిన తెగులు నివారణకు పొలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. వేరు వ్యవస్థను కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములను లీటరు నీటిలో కలిపి వేరు తడిచేలా పిచికారి చేసుకోవాలన్నారు. 13-0-45 (మల్టి కె) 10 గ్రాములు లీటరు నీటిలో కలిసి పిచికారి చేయాలన్నారు. కాయ, గూడ కుళ్లు రాకుండా ప్రొపికొనజెల్ 1 మిల్లీ లీటరు లేదా హెక్సాకొనజల్ 2.5 మిల్లీ లీటర్లు నీటిలో కలిపి పంటకు పిచికారి చేయాలన్నారు. 25 కిలోల యూరియా, 12 కిలోల పొటాష్ మొక్కల దగ్గరలో వేస్తూ పంటలను కాపాడుకోవాలని మండల రైతులకు వారు సూచించారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం

**నారాయణఖేడ్ టౌన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో గురువారం గణేష్ నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణం నుంచి కమలాపురం చెరువులో భక్తులచే పూజలందుకున్న ఏకదండుతిని అందంగా అలంకరించిన వాహనాల్లో ప్రతిష్టించుకుని భజనలు చేస్తూ ఊరేగింపుగా చెరువువద్దకు చేరుకుని మరో మారు ఏకదంతుడికి పూజలు నిర్వహించి గంగమ్మఒడికి చేర్చారు. నిమజ్జన కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, టిపిసిసి సభ్యులు శంకరయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సంజీవన్‌రావుపేటలో అఖండ హరినామ సప్త

**నారాయణఖేడ్ టౌన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంజీవన్‌రావు పేటలో శ్రీఅఖండ హరినామ సప్త కార్యక్రమాలు భక్తి శ్రద్ధతో కొనసాగుతున్నాయి. సప్త కార్యక్రమంలో భాగంగా 4వ రోజైన గురువారం కీర్తన సేవ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ హరి భక్త పారాయణ్ వెంకట్‌రావు దేశాయ్‌మహారాజ్ దిగుల్‌వాడిచే కర్తన సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహారాజ్ మాట్లాడుతూ మానవులు అహంకారాన్ని విడనాడి బుద్ధి బలం పెంచుకోవాలని, అందుకు కొంత సమయాన్ని నిత్యం ఆధ్యాత్మికకు కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటి బాధ్యులు, గ్రామ భక్తులతోపాటు పరిసర గ్రామాల భక్తులు చేరుకున్నారు.



అఖండ హరినామ సప్తలో పాల్గొన్న భక్తులు